# విజన్ ఉన్న నాయకుడు సీఎం కేసీఆర్



మలక్‌పేట బీఆర్ఎస్ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డితో కలిసి ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఐఎస్ సదన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్నాసుందర్ రెడ్డి

మలక్‌పేట, నవంబర్ 19 : సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలను ఆదరించిన విజన్ ఉన్న నాయకుడు సీఎం కేసీఆర్ అని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. పాత మలక్‌పేట డివిజన్‌లోని సరోజినీ నగర్, అయోధ్యనగర్ కాలనీల్లో బీఆర్ఎస్ మలక్‌పేట అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డితో కలిసి ఆదివారం ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం ఏర్పడే నాటికి విద్యుత్, తాగు, సాగునీటి కొరతతో అల్లాడిన తెలంగాణను కేవలం ఐదేండ్లలోనే విద్యుత్ మిగులు రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దని అన్నారు. ఐటీ రంగంలో దేశంలోనే సిలికాన్ వ్యాలీగా పేరుగాంచిన బెంగళూరు నగరాన్ని హైదరాబాద్ ఐటీ రంగం దాటేసిందన్నారు. ఆదరించి ఒక్కసారి గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని బీఆర్ఎస్ మలక్‌పేట అభ్యర్థి తీగల అజిత్‌రెడి అన్నారు. కార్యక్రమంలో పాత మలక్‌పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కామేశ్, నాయకులు బాబు సుదర్శన్, నర్సింగ్, చుక్క కృష్ణ, వెంకటేశ్, అమర్నాథ్‌గౌడ్, రాము యాదవ్, పవన్, పొద్దటూరి ప్రవీణ్, టిన్నుసింగ్, చౌకి రాజేశ్ పాల్గొన్నారు.

### సామ మద్దతుగా ప్రచారం..

సైదాబాద్, నవంబర్ 19 : యాకుత్‌పుర నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సామ సుందర్ రెడ్డి మద్దతుగా ఆయన సతీమణి ఐఎస్ సదన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్నాసుందర్ రెడ్డి ఆదివారం తిరుమల అపార్ట్‌మెంట్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వప్నాసుందర్ రెడ్డి మాట్లాడుతూ.. పాతనగరం అభివృద్ధిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తారని తెలిపారు. తెలంగాణలో మైనార్టీలకు ఏ ప్రభుత్వం అందించని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు మెట్టు భాస్కర్ రెడ్డి, శివకుమార్, కార్తీక్, వెంకటేశ్, హోటల్ శ్రీనువాస్ పాల్గొన్నారు.



ఓటేసి గెలిపించాలని వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న మలక్‌పేట బీఆర్ఎస్ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి



అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

### చికిత్స పొందుతూ
## యువకుడు మృతి

సైదాబాద్, నవంబర్ 19 : చికిత్స పొందుతూ యువకుడు మరణించిన ఘటన కంచన్‌బాగ్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ బి.శేఖర్ రెడ్డి కథనం ప్రకారం.. హబీబ్‌నగర్‌కు చెందిన సయ్యద్ ఖలీల్ (34) దినసరి కూలీ. ఆయనకు భార్య, ఇద్దరు అబ్బాయిలున్నారు. ఈ నెల 1 న బాలాపూర్‌లోని కల్లు కంపౌండ్‌లో కల్లు తాగి ఇంటికి వస్తున్న క్రమంలో హార్డ్‌వేర్ షాపులో యాసిడ్ కొనుగోలు చేసుకొని తాగి ఇంటి సమీపంలో పడిపోయాడు. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులు, కంచన్‌బాగ్ పోలీసులకు సమాచారం అందించారు. వారు చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందాడని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతోనే తమ కుమారుడు ఆత్మహత్యకు పాల్పడిట్టు మృతుడి తండ్రి సయ్యద్ అబ్దుల్ సత్తార్ లిఖితపూర్వకంగా తెలిపారని ఇన్‌స్పెక్టర్ చెప్పారు. ఈ మేరకు బాధితుల ఫిర్యాదుతో విచారణ జరుపుతున్నామన్నారు.

# అన్ని విధాలుగా అభివృద్ధి పరిచా



బలాలను సన్మానిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి రవీందర్‌రెడ్డి



ఎల్‌సీహెచ్ కాలనీలో కాలనీవాసులను ఓటు వేయాలని కోరుతున్న మలక్‌పేట ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి బలాల

మలక్‌పేట, నవంబర్ 19 : ప్రజలు కోరిన విధంగా అభివృద్ధి చేశానని, మళ్లీ గెలిపిస్తే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎంఐఎం మలక్‌పేట అభ్యర్థి, ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. ఆదివారం శ్రీపురం కాలనీలో ఎంఐఎం మలక్‌పేట నియోజకవర్గ కన్వీనర్ కనుకుల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్ని కాలనీల సంక్షేమ సంఘాలు, మహిళా సంఘాలు, కాలనీవాసులతో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. నగరంలో ఐటీ రంగానికి కేంద్ర బిందువు గచ్చిబౌలి అని, ఆ తర్వాత ఉప్పల్‌లో కూడా ఐటీ టవర్స్‌ను నిర్మించటం జరిగిందని, మలక్‌పేట యువతకు ఉపాధి కల్పించేందుకు ఎనిమిదేండ్లు కృషి చేసి ఐటీ టవర్స్‌ను తేవటం జరిగిందని, రూ.వేయి కోట్లతో ఏర్పాటుచేసే ఈ ఐటీ టవర్స్‌తో మల్టీ నేషనల్ కంపనీలు మలక్‌పేటకు రానున్నాయన్నారు. శ్రీపురం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాలనీలో సంక్షేమ సంఘ భవనాన్ని నిర్మించాలని, ప్రస్తుతం ఎందుకు పనిరాకుండా ఉంటున్న ఇండోర్ స్టేడియాన్ని ఫంక్షన్ హాల్‌గా మార్చాలని, మహిళా సంఘ భవనాన్ని నిర్మించాలని, ఫిన్ బధిరుల సంస్థకు భవనంతోపాటు అన్ని వసతులు కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన అహ్మద్ బలాల తప్పకుండా పనులన్నీ చేసి పెడతానన్నారు. కార్యక్రమంలో ఎంఐఎం మలక్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జి కనుకుల రవీందర్‌రెడ్డి, శ్రీపురం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండవరం వేణుగోపాల్‌రావు, కార్యదర్శి రామారావు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు కృష్ణరెడ్డి, గిరి, మైలపాక రాంచందర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

### కాలనీ వాసులకు అండగా ఉంటా

సైదాబాద్, నవంబర్ 19 : మలక్‌పేట ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసున్న అహ్మద్ బలాల ఆదివారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. రోజ్ ల్యాండ్ కాలనీ, గ్రీన్ ల్యాండ్ కాలనీ, ఖుబ్బా మసీద్, పర్వాకాలనీ, ఎల్‌సీహెచ్, ప్రెస్ కాలనీ కాలనీల్లో గాలిపటం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాలనీవాసులందరికీ తాను అండగా ఉంటానని, నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో తమకు కాలనీవాసులందరూ ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎల్‌సీహెచ్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి సూర్యం, రోజ్‌ల్యాండ్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధి మహ్మద్ హాష్మీ పాల్గొన్నారు.



మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా మంత్రి సబితాఇంద్రారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందాలని బీఆర్ఎస్ సీనియర్ మైనార్టీ నాయకుడు ఎండీ.జాహెద్, ముచింతల జగన్ ఆదివారం నాంపల్లి యూసుఫ్ బాబా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. – ఆర్కేపురం, నవంబర్ 19

## కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు



కందుకూరు, నవంబర్ 19 : బైరాగిగూడ గ్రామానికి చెందిన ఎండీ దావుద్‌ను నియోజకవర్గం ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


## మహా యాగాన్ని విజయవంతం చేయాలి



అష్టోత్తర శతకుండాత్మక కోటి ప్రత్యంగిరా మహా యాగం కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సిద్దేశ్వరానంద భారతీ స్వామి, మునిపల్లె శ్రీనివాస్

ఆర్కేపురం, నవంబర్ 19 : భారతదేశంలోనే మొదటిసారిగా అష్టోత్తర శతకుండాత్మక కోటి ప్రత్యంగిరా మహాయాగం 25,000 కిలోల ఎండు మిరపకాయలతో కుర్తాళం మహాస్వామి జయంతి మహోత్సవం సందర్భంగా జనవరి 21 నుంచి 28వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించడం జరుగుతుందని జగద్గురు సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి తెలిపారు. ఆదివారం ప్రత్యంగిరా దేవాలయంలో అష్టోత్తర శతకుండాత్మక కోటి ప్రత్యంగిరా మహాయాగం కరపత్రాన్ని సిద్దేశ్వరానంద భారతి స్వామి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుర్తాళం సిద్దేశ్వరీ పీఠ ఆస్థాన పండితులు బ్రహ్మశ్రీ మాచవోలు రమేశ్‌శర్మ, ప్రత్యంగిరా ఆలయ చైర్మన్ మునిపల్లె శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ప్రతిపక్షాల మాయమాటలను నమ్మొద్దు



కందుకూరు, నవంబర్ 19: ప్రతిపక్షాల మాయ మాటలు నమ్మి మొసపోవద్దని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. గుమ్మడవెల్లి తండాకు చెందిన కిషన్ రాజ్ చౌహాన్, ఆయన భార్య ప్రణిత సింగ్ చౌహాన్ బీజేపీ పార్టీ రాష్ట్ర ఎస్టీ మోర్చా లీగల్ సెల్ కన్వీనర్ పదవికి రాజీనామా చేసి.. ఇటీవల మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి.. మంత్రి విజయానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.



కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ కోనేరులో ఉత్తర భారత్ నాగరిక్ సంఘ్ చైర్మన్ ఎన్‌కే సింగ్ ఆధ్వర్యంలో ఆదివారం భక్తి శ్రద్ధలతో ఛఠ్ (షష్టి) పూజలు నిర్వహించారు. – చంపాపేట, నవంబర్ 19